ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 14 సెప్టెంబరు, 2025 | పేజీలు :08

## విక్రమ్ రావు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వివేక్



**ప్రజాపక్షం / కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండల మాజీ వైస్ ఎంపిపి పూస్కూరి విక్రమ్ రావు కుటుంబాన్ని రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి శనివారం పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన విక్రమ్ రావు నానమ్మ విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి వివేక్, విజయ లక్ష్మి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఏనుగు తిరుపతి రెడ్డి, అట్టెపల్లి శ్రీనివాస్, నామసాని రాజు, భారతాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై యజమాన్యం నిర్లక్ష్యం

### సి అండ్ ఎండి స్థాయి స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించిన ఏఐటియుసి




**ప్రజాపక్షం/రామగిరి:** కార్మికుల సమస్యలపై సింగరేణి యజమన్యం నిర్లక్ష్యంగా ధోరణితోనే సీ అండ్ ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీసమావేశాన్ని బహిష్కరించడం జరిగిందని ఏ ఐ టి యు సి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై వి రావు అన్నారు. శనివారం సెంటినరీ కాలనీలోని కేఎల్ మహేంద్ర భవనంలో ఆయన విలేకరుల సమస్యలు మాట్లాడుతూ గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తో నిన్న జరగాల్సిన సి అండ్ ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన పలు విషయాలును కార్మికులకు వివరించారు.గత సంవత్సర కాలంగా గుర్తింపు కార్మిక సంఘం ఏ ఐ టి యు సితో పలు కార్మిక సమస్యల పై రెండు సార్లు డైరెక్టర్ పా మరియు ఒకసారి సంస్థ సీ అండ్ ఎండి తో పలు అంశాల మీద చర్చ చేసి సత్వరమే కీలక నిర్ణయాలు తీసుకుని వాటిని అమలుపరుస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం ఇప్పటికీ ఆ సమస్యల పట్ల సర్క్యులర్ లు జారీచేయకుండా జాప్యం చేస్తుండటం మితిమీరిన రాజకీయ జోక్యం తో కార్మిక సమస్యలను పక్కదారి పట్టించడం చేస్తున్నారని ఏఐటీయూసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మీటింగ్ లో మారుపేర్ల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం వాటి అమలకు అడ్వకేట్ జనరల్ తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని దాటవేస్తూ కనీసం సమస్య పరిష్కారం కోసం సర్క్యులర్ లు కూడా ఇవ్వకుండా బాధిత కార్మికులను మోసం చేస్తున్నట్లు తెలిపారు. సొంత ఇంటి పథకం కింద కమిటీ వేసి విధివిధానాలు ప్రకటించి అందుకు అనుగుణంగా అమలు పరుస్తామని తెలిపిన యాజమాన్యం కనీసం కమిటీ లో సభ్యులను కూడా ఇంతవరకు ఏర్పాటు చేయలేదని,మెడికల్ బోర్డు విషయంలో ఏసీబీ విచారణ పేరుతో మెడికల్ బోర్డ్ నిర్వహించకుండా కార్మికుల పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎప్పటిలాగే యధావిధంగా బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు.వాస్తవ లాభాలు ప్రకటించి అందులో 35శాతం కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలన్నారు. ఇన్కమ్ టాక్స్ పేర్క్స్ విషయంలో లాభాల వాటా కు ముడి పెడుతూ యాజమాన్యం కొర్రీలు పెట్టడం సమంజసం కాదని లాభాల వాటా కార్మికుల కష్టానికి ప్రతిఫలంగా అనాడు ఏఐటీయూసీ పోరాటాలు చేసి సాధించిన హక్కు అని ఇన్కమ్ టాక్స్ పేర్క్స్ రిటర్న్స్ విషయంలో దానికి సంబంధం లేకుండా కోల్ ఇండియా మాదిరి పెర్క్స్ మీద రిటర్న్స్ యజమాన్యమే భరించాలని డిమాండ్ చేశారు.ఎన్నడు లేని విధంగా ట్రాన్స్ఫర్ పాలసీ నీ తీసుకువచ్చి కార్మికులను బదిలీ చేసే విషయంలో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ఈ పీ ఆపరేటర్ ల విషయంలో ఒప్పుకున్న ప్రమోషన్ పాలసీ మీద కూడా ఇంతవరకు సర్క్యులర్ లు ఇవ్వలేదన్నారు. డిస్మిస్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని కోరగా వారి పై నిర్ణయాన్ని నాన్చివేత ధోరణితో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. అన్ని కేడర్ స్కీమ్ లు పరిష్కరించాలని డిమాండ్ చేయగా వాటి మీద కూడా నిర్లక్ష్యంచేస్తున్నారన్నారు.కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు ఇవ్వాలని సమావేశంలో డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోసెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, బ్రాంచ్ కార్యదర్శి ఎం ఆర్ సి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి కిరణ్ , సహాయ బ్రాంచ్ కార్యదర్శి డిటి రావు, బ్రాంచ్ ఆర్గనైజ్ సెక్రటరీ మల్లేష్, రంజిత్ ఫిట్స్ సెక్రటరీ సి.ఎస్.పి గంధం శీను, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఎన్ రమేష్, ఏ ఎల్ పి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ శ్రీ శ్రీనివాస రెడ్డి కేత శీను ఓసిపి టు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సంపత్ , సురేష్,మైన్స్ కమిటీ మెంబర్స్ శివ సురేందర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ పరిపూర్ణ టి.మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు



### మామూళ్ల మత్తులో ఎక్సైజ్‌శాఖ అధికారులు

**ప్రజాపక్షం/మాక్లూర్:** గ్రామాల్లో జనవాసాల మధ్య విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు వెలిసాయి. మద్యం సేవించిన మద్యం ప్రియులు గొడవలకు పాల్పడటంతో గ్రామంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలోని అమ్రాద్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో జనవాసాల మధ్య పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు వెలిశాయి. జనావాసాల మధ్యనే బెల్ట్ షాపు దందాకు ఆజ్యం పోస్తూ గుడి, బడి అనే తేడా లేకుండా మద్యం అక్రమ విక్రయాలు జోరుగా సాగిస్తున్నారు. మద్యం షాపులు సిండికేట్‌గా ఏర్పడి వ్యాపారుల లాభాల కోసం వేట మొదలెట్టి బెల్ట్ దందాను ప్రోత్సహించి ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజల కష్టాన్ని సొమ్ము చేసుకుంటూ మద్యం కోట్లు గడిస్తున్నారు. అబ్కారీ శాఖ లిక్కర్ వ్యాపారులకు కొమ్ముకాస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తూ మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలోని జెయన్సీ కాలనీలో ప్రభుత్వ పాఠశాల వెనకాల హోటల్‌లో ఓ వ్యక్తి తన ఇంట్లోనే జనవాసాల మధ్య బెల్ట్‌షాపు దందాను జోరుగా కొనసాగిస్తున్నారు. అమ్రాద్‌లో గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాల నుండి బెల్ట్‌షాపును తీసివేయాలని పలుమార్లు విన్నవించినా అవేమి పట్టనట్లుగా యథేచ్ఛగా బెల్ట్‌షాపును కొనసాగిస్తున్నారు. ఈ బెల్ట్ షాపుతో ప్రతిరోజు మద్యంప్రియులు మద్యం సేవించి గొడవలకు దారి తీస్తున్నారని దీంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి జనవాసాల మధ్య బెల్ట్‌షాపులను తొలగించేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

### ఉచిత కంటి వైద్య శిబిరాన్ని

# సద్వినియోగం చేసుకోండి

### కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే సూచించారు. శనివారం రెబ్బెన మండల కేంద్రంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ఎంఎల్ఎ మ్మెల్యే కోవ లక్ష్మి , ఇతర ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలనే తపనతో ఆలయ ఫౌండేషన్ ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కంటి చూపు మానవ శరీరంలో చాలా ముఖ్యమైనదని, 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.

త్వరలో తిర్యాణి మండలంలో కూడా కంటి పరీక్షల శిబిరం నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు పరికి పండ్ల రాము, శోభన్ బాబు, మిట్టపల్లి రాజేందర్, ప్రజా ప్రతినిధులు, వైద్యులు, ప్రజలు పాల్గొన్నారు.



# పెండింగ్ బకాయిలు చెల్లించకుంటే సహాయనిరాకరణ

**ప్రజాపక్షం/జమ్మికుంట:** గత కొన్నేళ్లగా పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించకుంటే సహాయనిరాకరణకు సిద్ధంగా ఉన్నామని బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల యాజమాన్యాలు తీర్మానించాయి. శనివారం జమ్మికుంట న్యూ మిలీనియం స్కూల్‌లో ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి వరంగల్ జిల్లాల బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల యాజమాన్యాల సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) పూర్వ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు హాజరై మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ కళాశాలల యాజమాన్యాల మాదిరిగా బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు సైతం సహాయ నిరాకరణ బాటలో పయనించాలని నిర్ణయించడం జరిగిందని, రెండు రోజుల్లో కార్యచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు. తీర్మానాల ప్రకారం పాఠశాల దసరా సెలవుల తర్వాత పునఃప్రారంభం కష్టతరం అవుతుందని, బాస్ స్కీమ్ పిల్లల భవిష్యత్తుకు నీలినీడలు కమ్ముకున్నాయని పేర్కొంటూ తల్లిదండ్రులు ఆ దిశగా ఆలోచించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బకాయిలు చెల్లించే విధంగా ప్రయత్నించాలని కోరారు. ఈ నెల 18లోపు బకాయిలు చెల్లించని పక్షంలో తదుపరి కార్యాచరణ విడుదల చేస్తామని చెప్పారు. వృత్తి విద్యా కళాశాలలు, జూనియర్ డిగ్రీ కళాశాలలు వారి



కార్యచరణకు మద్దతిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాల సంఘం పూర్వ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు , ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు కోరం సంజీవరెడ్డి, తిరుపతిరెడ్డి, సంపత్‌రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్, వరంగల్ జిల్లాల స్కూళ్ల యాజమాన్యాలు పాల్గొన్నారు.

## పారమిత ఉపాధ్యాయుల రంగేళి సాంజ్ వేడుకలు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ పట్టణ శివారులోని మహాలక్ష్మి కన్వెన్షన్‌లో సుమారు 700 మంది పారమిత ఉపాధ్యాయులు రంగేళి సాంజ్ అనే పేరుతో సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయుల బోధననే కాకుండా నైపుణ్యాలను పెంపొందించుకోవడానికై ఉల్లాసవంతమైన జీవితాన్ని గడపడానికి ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉపయోగపడుతాయన్నారు. గత 30 సంవత్సరాలుగా కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు.
ఉపాధ్యాయులు తమను తాము మానసిక ధృడత్వాన్ని పెంపొందించుకుంటారని తెలిపారు. పారమిత పాఠశాలల ఉపాధ్యాయులు వివిధ నృత్యాలతో, పాటలతో, ఉపన్యాసాలతో, నాటికలతో అందరినీ ఆకట్టుకున్నారు. డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రష్మిత, రాకేష్, ప్రాచీ, వియయం ప్రసాద్, వినోద్‌రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, శ్రీకర్, గోపీకృష్ణ, శర్మిష్ట, కవితాప్రసాద్, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు మర్రి అవినాష్ పటేల్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** కరీంనగర్ జిల్లా తెలుగు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మర్రి అవినాష్‌పటేల్‌కు జమ్మికుంట మండల మున్నూరుకాపు సంఘ సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు.
మొదటి నుంచి సామాజికస్పృహ కలిగిన అవినాష్ నిరంతరం అనేక సామాజిక సేవల్లో పాల్గొంటూ, సాహిత్యంపై మక్కువతో రచనలు చేస్తూ 'తండ్లాట' అనే కవిత సంకలనాన్ని వేయడం జరిగిందని వారు కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ కాపు నాయకులు కడెం జనార్ధన్, ఆకుల రాజేందర్, సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, పోచయ్య, పొనగంటి రవికుమార్, మహేందర్, పొనగంటి సందీప్, సిరియాల విజయ్, పొనగంటి ప్రశాంత్, ఆకుల రాము, ఆకుల తిరుపతి తదితరులున్నారు.

## ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం వేళలో బొడ్డెమ్మ సంబరాలు ప్రారంభం కాగా శనివారం రెండవ రోజు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని మహిళలంతా బొడ్డెమ్మ పండగ ఉత్సవాలు ఆటపాటలతో బొడ్డెమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

## ఫోటో ట్రెండ్ ఎక్స్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో శనివారం ముత్తారం మండల కేంద్రంలోని కాసర్లగడ్డ బస్టాండ్ ఆవరణంలో తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఫోటో టెక్, ఎడిట్ పాయింట్ వారు సంయుక్త ఈనెల 19 తేదీ అలాగే 20న 21 తేదీల్లో హైదరాబాదులో నిర్వహించే ఫోటో ట్రెండ్ ఎక్స్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా ఫోటో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోగుల విజయకుమార్, ప్రధాన కార్యదర్శి ఎం డి ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్ పాల్గొని ముత్తారం ఫోటోగ్రాఫర్స, వీడియో గ్రాఫర్స్ సంఘం అధ్యక్షులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఫోటో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోగుల విజయకుమార్, ప్రధాన కార్యదర్శి ఎం డి ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్, ముత్తారం మండలం అధ్యక్షులు వైద్య రాజేందర్,ప్రధాన కార్యదర్శి తిర్రి శ్రీనివాస్, కోశాధికారి సముద్రాల రాజేందర్ వీరితోపాటు ముత్తారం మండలం ఫోటోగ్రాఫర్స్ అనుము వీరస్వామి, సముద్రాల శంకర్, వెంగళ రాజు, నరెడ్ల క్రాంతి, అనుము ప్రశాంత్, గూట్ల తిరుపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపి ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య జన్మదినం పురస్కరించుకుని బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగోజు శ్రీనివాస్ చారి మాట్లాడుతూ ఆర్.కృష్ణయ్య గత 50 సంవత్సరాలుగా బిసిల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పోరాడుతున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ అమలు ఘనత సాధించారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఐదు రోజులు అమరణ నిరాహార దీక్ష చేసి ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కీమ్‌ను తీసుకువచ్చిన ఘనత ఆర్.కృష్ణయ్యదని కొనియాడారు. ఎన్నో ఉద్యమాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రెండు వేలకు పైగా జీవోలు సాధించిన ఘనత ఆయనకే సొంతమన్నారు. నిత్యం పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే వ్యక్తి ఆర్.కృష్ణయ్య అని పేర్కొన్నారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలకు మరింత సేవలు అందించాలని భగవంతుడిని వేడుకున్నారు. బిసి మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గున్నాల కన్నాంబ, యూత్ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బెల్లం నరేందర్, జిల్లా కార్యదర్శి నరాల శ్రీకాంత్, సూరజ్, రవికుమార్, అశ్విత్ తదితరులున్నారు.

## కరీంనగర్ అపోలో రీచ్ హాస్పిటల్‌లో సెప్సిస్‌పై అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** ప్రపంచ సెప్సిస్ దినోత్సవం సందర్భంగా నగరంలోని అపోలో రీచ్ ఆసుపత్రిలో వైద్యుల బృందం సెప్సిస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ తిరునాథర్, కార్డియో తురాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జన్ డా.సంతోష్ దంగేటిలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్సిస్ కారణంగా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. శరీరంలో ఇన్ఫెక్షన్ ఎక్కువై రక్తంలో వ్యాపించడం వల్ల శరీరంలోని అవయవాలు సరిగా పనిచేయకపోవడాన్ని సెప్సిస్ అంటారని పేర్కొన్నారు. ఇది అత్యవసర వైద్య పరిస్థితి అని తెలియజేశారు. ప్రధానంగా అధిక జ్వరం, చల్లర్లు, శ్వాసలో ఇబ్బంది, గుండె వేగం పెరగడం, గందరగోళం, అయోమయం వంటి లక్షణాలు సెప్సిస్‌లో ఉంటాయని తెలిపారు. ఎలాంటి ఇన్ఫెక్షన్ వచ్చిన వెంటనే సరైన వైద్య చికిత్స తీసుకోవాలని తెలిపారు. పరిశుభ్రత పాటించడం, వ్యాధినిరోధక టీకాలు వేయించుకోవడం అత్యంత ముఖ్యమని సూచించారు. ఈ సందర్భంగా అపోలో రీచ్ ఆసుపత్రి పరిపాలనాధికారి డా.నాగ సతీష్ కుమార్ మాట్లాడుతూ సెప్సిస్‌ను సమయానికి గుర్తించి వెంటనే సరైన వైద్య సహాయం పొందితే ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.సౌజన్య మైక్రోబయాలజిస్ట్, క్రిటికల్ కేర్ వైద్య బృందం డాక్టర్ సునీల్, డాక్టర్ రహీం, సిబ్బంది పాల్గొన్నారు.

## జాబ్ కార్డు ఉపాధి కూలీలకు కెవైసి

**ప్రజాపక్షం/శంకరపట్నం:** ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగిన ఉపాధి హామీ కూలీలకు సంబంధించిన కే కేవైసీలను శనివారం మండల వ్యాప్తంగా ఫీల్డ్ అసిసెంట్లు అప్డేట్ చేస్తున్నారు.శంకరపట్నం మండల పరిధిలోని 27 గ్రామాలలో పదివేల మందికి జాబ్ కార్డులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ మేరకు వారం రోజుల్లో అన్ని గ్రామాల్లో జాబ్ కార్డు కలిగిన కూలిలకు కేవైసిని పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.దీంతో వివిధ గ్రామాల్లో జాబ్ కార్డు కలిగిన కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్లు కేవైసీ చేస్తున్నారు.ఈ జాబ్ కార్డు కలిగిన కూలీలు కేవైసిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ సూచించారు.

## పాత్రికేయుడికి వెలిచాల రాజేందర్‌రావు పరామర్శ

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** అనారోగ్యంతో బాధపడుతున్న సాక్షి రిపోర్టర్ భాస్కర్‌ను శనివారం సుభాష్‌నగర్‌లోని ఆయన ఇంట్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యానికి సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాజేందర్‌రావు భాస్కర్‌కు సూచించారు. రాజేందర్‌రావు వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే చాంపియన్‌షిప్ పోటీల ట్రోఫీ ఆవిష్కరించిన వెలిచాల

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్‌లోని రేకుర్తి శ్రీమహాలక్ష్మి గార్డెన్స్‌లో ఆదివారం ఉదయం నిర్వహించనున్న సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల ప్రారంభానికి రావాలని కరాటే పోటీల నిర్వాహకులు కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావును ఆహ్వానించారు. ఈ మేరకు కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో రాజేందర్‌రావును శనివారం సాయంత్రం కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. కరాటే పోటీల ప్రారంభ కార్యక్రమానికి తప్పకుండా వస్తానని రాజేందర్‌రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కరాటే పోటీల ట్రోఫీని రాజేందర్‌రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల నిర్వాహకులు, తదితరులున్నారు.

## మానేరులో ఘనంగా హిందీ దినోత్సవం

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలలో శనివారం ముందస్తుగా హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ప్రాముఖ్యతను విద్యాసంస్థలలోని విద్యార్థులకు మానేరు విద్యాసంస్థ చైర్మన్ కదారి అనంతరెడ్డి వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇంగ్లీష్‌పై ఏ విధంగా పట్టు సాధిస్తారో అదేవిధంగా హిందీలో సైతం పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు. పలువురు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

## విద్యార్థిదశలోనే సేవాగుణం అలవర్చుకోవాలి

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూరు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా సంస్థ విభాగం ప్రత్యేక శిబిరంతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.
ముఖ్య అతిధిగా జాతీయ సేవా సంస్థ విభాగం ప్రోగ్రాం కోఆర్డినేటర్, శాతవాహన యూనివర్సిటీ డాక్టర్ ఇ.మనోహర్, విశిష్ట అతిధిగా ఎస్ఆర్ఆర్ డిగ్రి, పిజి కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డా.మురళీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ సేవా సంస్థలోని కార్యక్రమాలను, విద్యార్థి దశలో ఎదుర్కొనే సవాళ్లను, సమాజంలో విద్యార్థుల పాత్రను దిశానిర్దేశం చేశారు. మొదటి రోజు వాలంటీర్లు నగునూరు గ్రామంలో స్వచ్ఛభారత్, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రోగ్రాం చైర్మన్ ప్రిన్సిపాల్ డా.టి.మాలతి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.పద్మజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.గీతారాణి, సూపరిండెంట్ టి.సురేష్ కుమార్, ఎన్ఎస్ఎస్ అడ్వైజరీ కమిటీ డా.జి.వసుమతి, వి.అంబిక, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పసి ప్రాణానికి అండగా హెల్పింగ్ హ్యాండ్స్ 61 వేలు ఆర్థిక సాయం

ప్రజాపక్షం/రామగిరి : పెద్దపల్లి జిల్లాకమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఖాదీర్ సాదేఖ లకి కుమారుడు జన్మించగా, పుట్టుకతోనే గుండె మరియు లివర్ పనితీరు సరిగా లేక తీవ్ర అనారోగ్యం బాధపడుతూ హాస్పిటల్ లో వైద్యం కోసం హెల్పింగ్ హాండ్స్ వారు 61500 రూపాయలు కమాన్పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. సుమారు 3 లక్షలు ఖర్చు అవుతుండగా, నిస్సహాయ స్థితిలో నిరుపేద కుటుంబానికి చెందిన వారు హెల్పింగ్ హ్యాండ్స్ సాయం కోరగా, మనిషికి మనిషి సాయంగా మానవత్వాన్ని బ్రతికించండి అంటూ, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులం అందరూ కలిసి జమ చేసిన రూపాయలు 61,500/ ఎస్ఐ ప్రసాద్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అభినందనీయమని, ఇలాంటి మంచి పనులు మునుముందు మరిన్ని చేయాలని వారి ఆకాంక్షని తెలియజేశారు.అలాగే హెల్పింగ్ హ్యాండ్స్ కి ఏ విధమైన సాయం కావాలన్న తాము అందిస్తామని తెలియజేశారు.



# రామగుండంలో రాక్షస పాలన

ప్రజాపక్షం/పెద్దపల్లి : రామగుండం లో రాక్షస పాలన నడుస్తోందని రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ప్రజాస్వామ్యం ఖుని చెస్తున్నారని,ప్రశ్నిస్తే కేసులు, అడిగితే కుల్చివేతలు చేస్తూ రామగుండం ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తూ రాక్షస అనందం పొందుతున్నరని, రామగుండం నియోజకవర్గంలో చట్టాలు ఎమ్మెల్యేకు చుట్టాలుగా మారాయని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ బి.ఆర్.ఎస్ నాయకులు కౌశిక హరితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ21 నెలలుగా అరాచక పాలన సాగుతుందని, కూల్చివేతల పేరుతో చిరు వ్యాపారులను రోడ్డున పడేస్తూ రాక్షసఆనందం పొందుతున్నారని, రోడ్డ వెడల్పు పేరుతో జరుగుతున్న కూల్చివేతలు చిరు వ్యాపారుల జీవితాలను నాశనం చేస్తున్నాయని, ప్రజలు



ప్రశ్నిస్తే కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నరని, నేపాల్‌లో ప్రజలు అరాచక పాలనను భరించలేక ప్రధాని సీటు దింపేశారని, రామగుండంలో పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఈ విలేఖరుల సమావేశం లోమాజీ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, గాధం విజయ, బాదె అంజలి, నాయకులు బోడ్డ రవీందర్, నారాయణదాసు మారుతి, బోడ్డుపల్లి శ్రీనివాస్,గుంపుల ల, నూతి తిరుపతి, మేతుకు దేవరాజ్ ,నీరటీ శ్రీనివాస్ ,తోకల రమేష్ ,సట్టు శ్రీనివాస్, బచ్చాల రాములు, రామారాజు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ పాఠశాలలు

ప్రజాపక్షం/రామగిరి : ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండాప్రవేట్ పాఠశాలలు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని కనీసం ప్రైవేట్ పాఠశాలలపై ప్రభుత్వ అధికారులు దృష్టి సారించడం లేదని బిజెపి జిల్లా నాయకుడు ముల్మూరి శ్రీనివాస్ పటేల్ అన్నారు. శనివారం రామగిరి మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లోని కొన్ని ప్రవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు బెకాతరూ చేస్తున్న పట్టించుకోని డి ఈ ఓ మరియు ఎం ఈ ఓ రెండవ శనివారం ప్రభుత్వ నిబంధన ప్రకారం స్కూలు బంద్ చేయాలి. అయినా కూడా ప్రైవేట్ పాఠశాలలు తమ ఇష్టారాజ్యంగా స్కూలు నడిపించుచున్నారని అధికారులు నిమ్మకునీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారని, పిల్లల తల్లిదండ్రుల వద్ద ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని పిల్లలకు కనీస మౌలిక సదుపాయాలు లేకున్నా క్రీడా ప్రాంగణం టాయిలెట్స్





బాత్రూమ్స్ వారికి సరిపడేవి లేకున్నా కూడా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల ఆగడాలు పెట్రేగిపోతున్న డి ఈ ఓ, ఎం ఈ ఓ, మాకు ఏమి సంబంధం లేనట్టుగా కనీసం ప్రైవేట్ పాఠశాల ల పై కన్నెత్తి కూడా చూడడం లేదని దీనిపై ఆంతర్యం ఏంటని ఆయన అన్నారు.బిజెపి పక్షాన రామగిరి మండలం లో ఉన్న ప్రైవేట్ పాఠశాలల పైన మరియు ఫీజుల పైన స్కూల్ నిబంధన పైన రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు. ఆయన వెంట బిజెపి పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్ ఉన్నారు.

# ఫోటోగ్రాఫర్లు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం, ఫోటో టెక్, ఎడిట్ పాయింట్ వారు సంయుక్తంగా ఈ నెల 19, 20, 21 తేదీలలో హైదరాబాదులోని



ఓం కన్వెన్షన్ హాల్ ,నార్సింగ్ లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్పోను విజయవంతం చేయాలని,ఫోటోగ్రాఫర్లు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో సుల్తానాబాద్ మండల ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యర్యంలో ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇర్ఫాన్,జిల్లా కోశాధికారి అల్లం సతీష్ లు మాట్లాడుతూ ఫోటో,వీడియోగ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఫోటో ట్రేడ్ ఎక్స్పోలు ఉపయోగపడతాయని అన్నారు.ఈ ట్రేడ్ ఎక్స్పోలో ఫొటోగ్రఫీకి సంబంధించిన నూతన కెమెరాలు, ప్రింటింగ్, ఫోటోగ్రఫీ అనుబంధ రంగాలలో రాబోయే నూతన టెక్నాలజీ ని తెలుసుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు.జిల్లాలోని ఫోటో, వీడియోగ్రాఫర్లు ఫోటో ట్రేడ్ ఎక్స్ పో కు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షులు పూసాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి శశి వర్ధన్,కోశాధికారి హరీష్,జిల్లా నాయకులు బిట్ల రమేష్, యెల్ల రాజు,సంపత్, రాజేష్,వినోద్, చింటు,శ్రీనివాస్, సాయి,అశోక్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

ప్రజాపక్షం /రామగిరి : రామగిరి మండలం లద్నపూర్ గ్రామానికి చెందిన వేల్పుల రాజమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు 50 kg బియ్యం శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అంద చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనం రామచంద్ర రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రోడ్డ బాపన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తోగరీ చంద్రయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్డూరి శ్రీకాంత్ సీనియర్ నాయకులు అడ్డూరి ప్రవీణ్ కుమార్ ,ఈర్ల పవన్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు

ప్రజాపక్షం/కోరుట్ల: డిగ్రీలో మిగిలిపోయిన సీట్లను స్పాట్ ద్వారా భర్తీ చేయనున్నట్లు ఉన్నత విద్యా మండలి దోస్త్ ద్వారా షెడ్యూల్ విడుదల చేసిందని కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సందీప్, అకాడమిక్ కో ఆర్డినేటర్ ఏ.లక్ష్మణ్ క ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ, ఫిజికల్ సైన్స్, బీఎస్సీ లైఫ్ సైన్స్, బిఏ బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ సీట్లు ఖాళీగా ఉన్నాయని కోర్సువారికి క్యాటగిరి వైజ్‌గా దోస్త్ స్పాట్ అడ్మిషన్లు ఈనెల 15, 16 ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## దుబ్బ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కాల్వ సుజాత

ప్రజాపక్షం / సారంగాపూర్ : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాష్ట్ర ఆర్య వైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాల్వ సుజాత ఆలయంలో వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి చిత్రపటాన్ని తీర్థ ప్రసాదాలు అందజేసి, శాలువాతో సత్కరించారు.
కన్యక పరమేశ్వరీ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్, ఆలయ ఈవో వి. అనూష, ధర్మకర్తలు రామచంద్రా రెడ్డి, వాసం శ్రీనివాస్, పంగ కిష్టయ్య, పిన్నం సత్యం, మాజీ సర్పంచులు బొడ్డుపల్లి రాజన్న, ఆకుల జమున రాజిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గంప శ్రీనివాస్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మర్యాల రాజన్న, మండల ప్రధాన కార్యదర్శి యాసాల మల్లికార్జున్, సీనియర్ నాయకులు తోడేటి శ్రీనివాస్ గౌడ్, మర్యాల శేఖర్, గంప కిషన్, అర్చకులు ఆలయ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిపార్ట్మెంటల్ స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాపక్షం/రామగిరి: రామగుండం 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలనునిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్, కంపెనీ, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ఎం.రామచంద్ర రెడ్డి, శర్వాన్ , వి.సునీల్ ప్రసాద్, అంజయ్య, తోపాటు ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలిగా పనిచేయడానికి మహిళల నుండి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/రామగిరి : రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించనున్న టైలరింగ్, మగ్గంవర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, డిటిపి(కంప్యూటర్), స్పోకెన్ ఇంగ్లీష్, జూట్ బ్యాగ్స్ తయారీ మొదలగు నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలుగా పనిచేయడానికి ఆసక్తి, అర్హత, అనుభవం గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర గ్రామాల మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తుతో పాటు సంబంధిత విభాగంలో అనుభవ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు జతచేసి రామగుండం3 ఏరియా జీ.ఎం.కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు ఈనెల 20 తేదీన సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని కోరారు. ఇతర వివరాలకై ఏరియా పర్సనల్ విభాగం నందు సంప్రదించాలని తెలిపారు.

## అంగన్వాడి టీచర్ల, సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాపక్షం/రామగిరి: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్ల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనియెడల సమరశీల పోరాటాలు తప్పవని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. జ్యోతి అన్నారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) సెంటనరీ కాలనీ సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో శనివారం అంగన్వాడి యూనియన్ జిల్లా 4 వ మహాసభ బి వనజారాణి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి కొమరయ్య గహజరయ్యి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఈ.కుమార్, వెంకటేశ్వర్లు ఎం .హేమలత, ఉమారాణి ,కే.శోభ ,శ్యామల, కనక లక్ష్మి,కృష్ణకుమారి ,రామలక్ష్మి , వసంత,చంద్రకళ ,సుగుణ,అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ రేటింగ్ చదరంగం క్రీడాకారునికి సన్మానం

ప్రజాపక్షం/సుల్తానాబాద్ :గత నెల విజయవాడలో అంతర్జాతీయ రేటింగ్ టోర్నమెంట్లో రేటింగ్ సాధించిన ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామానికి చెందిన అక్కినపల్లి విశృత్ రామ్ ను శనివారం హైకోర్టు అడ్వకేట్ బుర్ర వీర స్వామి గౌడ్ రిటైర్డ్ ఎంఈఓ లచ్చయ్య చేతుల మీదుగా సన్మానం చేసి మెమెంటోతో అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనంలోనే అంతర్జాతీయ రేటింగ్ సాధించడం అభినందనీయమని రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి గ్రాండ్ మాస్టర్ కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు,ఎలిగేడు ప్రభుత్వ పాఠశాల మాజీ పేరెంట్స్ కమిటీ చైర్మన్ అడ్డగుంట తిరుపతి గౌడ్,కొమురవెల్లి వేణుగోపాల్, సతీష్ బాబు, పురుషోత్తం, అజయ్, పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణ శివారులో అయోధ్యను సందర్శించిన నర్సింగరావు

**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ శివారులో గల అయోధ్య పట్టణంను శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు స్థానిక మున్సిపల్ కమిషనర్ రవీంధర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నివాసముంటున్న వడ్డెర జాతి కులానికి చెందిన వారు తమ కాలనీలో నివాసం ఉంటున్న ఎవ రైన మరణిస్తే దహన సంస్కారాలు చేసుకోవడానికి స్థలం ఉంది కానీ అక్కడికి వెళ్లడానికి రహదారి లేని విషయాన్ని జువ్వాడి నర్సింగరావు కు విన్నవించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు మీకు దగ్గరలో ఎక్కడైన ప్రభుత్వ స్థలాన్ని దహన సంస్కారాలు నిమిత్తం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు తిరుమల గంగాధర్, సీనియర్ నాయకులు అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అయోధ్య పట్టణ కాలనీ వాసులు తది తరులు పాల్గొన్నారు



## ఫోటోగ్రాఫర్లను సన్మానించిన వైస్ ఎంపీపీ వీరస్వామి గౌడ్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** ఎలిగేడు మండలంలో నూతనంగా ఎన్నికైన ఫోటోగ్రాఫర్ల సంఘం సభ్యు లకు శనివారం మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ బుర్ర వీర స్వామి గౌడ్ సన్మాన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీర స్వామి గౌడ్ మాట్లాడుతూఫోటోగ్రాఫర్ల సేవలు చిరస్మరణీయమని అన్నారు. మండల పరిధిలోని ఫోటోగ్రాఫర్లకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. అనం తరం నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు ముంజంపల్లి శ్రావణ్, ఉపాధ్యక్షుడు ముంజంపల్లి మహేందర్, ప్రధాన కార్యదర్శి వాకిటి సంతోష్ కుమార్, కోశాధికారి కొంక శ్రీనివాస్ సీనియర్ ఫోటోగ్రాఫర్లు కట్ల మల్లేశం, కట్ల తిరుపతి లను శాలువాలు కప్పి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాజశే ఖర్, గణేష్, రాజు, శ్రీధర్, పవన్ ,శివ, తిరు పతి,విజయకుమార్,సాగర్,వెంకటేష్, కొము రయ్య, లింగమూర్తి ,మహేష్ ,సతీష్, రమేష్, శ్రావణ్ ,రాము, వంశీ, సురేష్,శ్రీను,రాజేష్, ప్రశాంత్,నవీన్, నరేష్, రామకృష్ణ, దిలీప్, అజయ్ తదితరులు ఉన్నారు.

## అక్రమ ఇసుకరవాణా చేస్తున్నవ్యక్తి రిమాండ్..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ చేశా మని ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్‌రెడ్డి తెలి పారు.ఎటువంటి అనుమతి పత్రాలు లేవని బండ లింగంపల్లి గ్రామానికి చెందిన గూడూరి మనోహ ర్‌ను పోలీసుల తనిఖీలు నిర్వహిస్తుండగా శుక్ర వారం పట్టుకుని కేసునమోదు చేసి ట్రాక్టర్ డ్రైవర్,ఓనర్‌ను అరెస్టు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజ రుపరుచగా 14 రోజుల జ్యూడిషియల్ కస్టడి విధించినట్లుగా మీడియాతో పోలీసులు పేర్కొ న్నారు.చట్టపరంగా అనుమతులు లేకుండా ఇసు కను తరలిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## పాక్స్ ఇంచార్జీలుగా బాద్యతలు స్వీకరణ

**ప్రజాపక్షం/మల్లాపూర్:** మల్లాపూర్ సిరిపూర్, చిట్టాపూర్ పిఎసిఎస్ చైర్మన్ల తొలగింపుతో అఫిషి యల్ ఇంచార్జీలుగా సహకార శాఖలోని అసి స్టెంట్ రిజిస్టర్ అధికారులు శనివారం బాద్యతలు స్వీకరించారు. మల్లాపూర్ పిఎసిఎస్ ఇంచార్జీగా జగిత్యాల కార్యాలయ అసిస్టెంట్ రిజిస్టర్ ఎండి. అసద్, సిరిపూర్ చిట్టాపూర్ పిఎసిఎస్ సొసైటీలకు ప్రత్యేక అధికారిగా మెట్‌పల్లి సహకార శాఖ అసి స్టెంట్ రిజిస్టర్ మోరపాక శ్రీనివాస్‌లు బాద్యతలు స్వీకరించారు. కాగా వీరికి కార్యాలయ సెక్రట రీలు సిబ్బంది మర్యాదపూర్వకంగా స్వాగతం పలి కారు.ల ఈ కార్యక్రమంలో సిఈవోలు పాదం భూమేష్, మామిడి రాజేశ్వర్ రెడ్డి, కొత్తపల్లి రవి తేజ, సొసైటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రౌడీ షీటర్ బండి శ్రీకాంత్‌పై పీడీ యాక్ట్ అమలు

**ప్రజాపక్షం/జగిత్యాల:** జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్‌కు చెందిన బండి తరాల శ్రీకాంత్ అనే వ్యక్తి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తు తరచు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తు, సామాన్య ప్రజా జీవనానికి భంగం కలిగిస్తు ఉంటే గతంలో శ్రీకాంత్ పై రౌడి షీట్ ఓపెన్ చేసి పలుమార్లు కౌన్సిలింగ్ నిర్వహించిన శ్రీకాంత్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో శాంతి భద్రతలకు తరచు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తు న్నందున పీడీ యాక్ట్ , నమోదు చేసి ఉత్తర్వుల కాపీని నిందితునికి కరీంనగర్ జైల్లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్‌కు మార్ తెలిపారు. తెలంగాణ నియంత్రణ చట్ట ప్రకారం నేరాలకు పాల్పడే వారిని నేరస్తునిగా నిర్ధారించి ఇతని బారినుండి ప్రజలను రక్షించాలన్న ఉద్దే శ్యంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పీడీ యాక్ట్ పెట్టడం జరిగిం దని తెలిపారు. నిందితుని పై గతంలో హత్య, పలు హత్యాయత్నాలు, దొంగ తనాలు బెదిరింపులకు పాల్పడిన 20 కేసులు నమోదు కావడం జరిగింద న్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి పై పీడీ యాక్ట్‌తో పాటు, అవసరమైతే నగర బహిష్కరణ కూడా అమలు చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీ షీటర్లను నిరంతరం పర్యవేక్షిస్తు పునరావృత నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కృషి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పీడీ యాక్ట్ ను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన డీఎస్పీ రఘుచందర్, టౌన్ ఇన్స్‌పెక్టర్ కరుణాకర్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.



## రాజీ మార్గమే రాజ మార్గం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** రాజీ మార్గమే రాజ మార్గం అని, లోక్ అదాలత్ లతో ఇరు వర్గాలకు సత్వర న్యాయం అందుతుందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శని వారం జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకుని మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిఫ్ కోర్టు అవరణలో లోక్ అదాలత్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో ఇరు వర్గాల రాజీ కుదుర్చుకుని కేసులను పరిష్కరించుకోవచ్చనీ, తద్వారా ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని అన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల భవిష్యత్తు కోల్పోతారని, వ్యయ ప్రయాసలకు గురికాకుండా ఉండేందుకు లోక్ అదా లత్ లలో కేసులను పరిష్కరించుకోవాలని సూచిం చారు. లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సివిల్ కేసు లకు సంబంధించిన దాదాపు కేసులు పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య,లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, చీకటి సంతోష్ కుమార్, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.




## బిజెపి నాయకుల సమావేశం

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం భార తీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండల అధ్యక్షుడు రెంటం జగదీష్ ఆధ్వర్యంలో పెంబట్ల గ్రామం లోని పెద్దమ్మ గుడి వద్ద మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు హనుమల్ల కృష్ణ హరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సెప్టెంబర్ 17న నరేంద్ర మోదీ జన్మదినం, విశ్వకర్మ జయంతి, తెలంగాణ విమో చన దినోత్సవం, అక్టోబర్ టు మహాత్మా గాంధీ జయంతి, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జన్మదినాన్ని పుర స్కరించుకుని మండలంలోని ప్రజా రైతు వ్యతిరేకత విధానాలను ఎండగడుతూ, స్థానిక సమస్యలపైన ఉద్యమించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని, కార్యక ర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాస నాగేందర్, ఉపాధ్యా క్షులుగా రాజేశ్వర్ రెడ్డి, భీమన్న, కార్యదర్శులు అంజి, వెంకటేష్, నరేష్, బిజెపి సీనియర్ నాయకులు బొద్దు పల్లి శేఖర్, బొక్కల రమేష్, జోగిని గంగారెడ్డి, తోట సంతోష్, తిరుపతి, మల్లేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సేవా పక్వాడా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సుల్తానాబాద్ రూరల్ మండల అధ్య క్షుడు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన సేవా పక్వాడా జిల్లా కో కన్వీ నర్ మిట్టపల్లి ప్రవీణ్,మండల కన్వీనర్ ఊషణ అన్వేష్ ల ఆధ్వ ర్యంలో ఈ రోజు సుల్తానాబాద్ మండల సేవ పక్వాడా కార్యశాల నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవ పక్వాడ అను నినాదంతో సేవే లక్ష్యంగా వివిధ సేవ కార్యక్రమాలను చేయాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కదారి అశోక్ రావు,సాదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి, రఘు పతి రావు, చాతరాజు రమేష్, ప్రధాన కార్యదర్శులు కొల్లూరి సంతోష్, కోట నాగేశ్వర్, సేవ పక్షం కో కన్వీనర్లు సంతోష్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నాయకులు మల్యా భాగ్యలక్ష్మి,పెర్క రమేష్, ఎగురు రామస్వామి, వడ్లకొండ మహేష్ గౌడ్, పొసిడ్ల రాజు,శేఖర్ మాస్టర్, శశి వర్ధన్ గౌడ్,నల్లవెల్లి శంకర్, వేణు, లక్ష్మణ్, తదిత రులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్లాక్ లెవల్ క్రీడలు ప్రారంభం

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురిలోని ప్రభుత్వ జూనియర్ కళా శాల మైదానంలో శనివారం బ్లాక్ లెవల్ క్రీడలను ఘనంగా ప్రారం భించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 13 నుండి 14 వరకు బ్లాక్ లెవల్ క్రీడలు(టోర్నమెంట్)ను ప్రారంభిం చారు. నెహ్రూ యువ కేంద్రం మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా జిల్లా చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ భూమేష్ హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ క్రీడా పోటీల్లో వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడలను నిర్వహిస్తారని తెలిపారు. తెలిపారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు 1830 సంవ త్సరాల లోపు ఉన్న మహిళలు, పురుషులు పాల్గొననున్నారని వివిధ గ్రామాల నుండి 200 మంది క్రీడాకారులు హాజరైనట్లు తెలి పారు. వారిలో 16 వాలీబాల్ జట్లు, 10 కబడ్డీ జట్లు పాల్గొన్నారని పేర్కొన్నారు. మొదటి రోజున క్రీడా పోటీలు హోరాహోరీగా సాగు తున్నాయి. ఈ కార్యక్రమంలో గణేష్, ప్రోగ్రామ్స్ ఆర్గనైజర్ వినోద్, చందు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## వాగులో పడి యువకుడి మృతి

**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన వీరవేణి రాజ్ కుమార్(22) అనే యువకుడు ప్రమాదవ శాత్తు వాగులోపడి మృతి చెందాడు. ధర్మపురి ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ వివరాల మేరకు పట్టణంలోని ముదిరాజ్ కాలనీకి చెందిన రాజ్ కుమార్ మండలంలోని కమలాపూర్ ఫిల్టర్ బెడ్‌లో ఆరు నెలలుగా కాంట్రాక్టు కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా ఈ నెల 11న రాత్రి ఎప్పటిలాగే విధులకు వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి బైక్‌పై వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అన్ని ప్రదేశా లలో వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో రాజ్ కుమార్ తల్లి అమృత ఈ నెల 12న ధర్మపురి ఠాణాలో పిర్యాదు చేసింది. ఎస్ఐ ఉదయ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా, రాజ్ కుమార్ ఇంటి నుండి రాత్రి ద్విచక్ర వాహనంపై ఫిల్టర్ బెడ్‌కు వెళ్లే క్రమంలో మధ్యలో ఉన్న వాగులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన ట్లుగా గుర్తించినట్లు, దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## బాధిత కుటుంబానికి జువ్వాడి పరామర్శ

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి తల్లి ఇటీవలే మృతి చెందింది. ఈ నేపథ్యంలో జగి త్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట గ్రామంలోని వారి కుటుంబ సభ్యులను శనివారం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పరామర్శించి కుటుంబా నికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దూదిగాం గంగాధర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, మాజీ ఎంపిపి నేరేళ్ల దేవేందర్, విండో చైర్మన్లు అంకతి రాజన్న, బాస శ్రావణ్, పొనుకంటి వెంకట్, లింగంపల్లి గంగాధర్, గడ్డం శేఖర్ రెడ్డి, శ్రీనివాస్, కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, గంగాధర్, రాకేష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బీర్ల మహేష్, గోపి, గంగా ధర్, నల్ల రామరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు చెమటను యూరియా కొరత రాజకీయాలు కబళిస్తున్నాయా..?

**ప్రజాపక్షం/నిర్మల్ :** తెలంగాణలో ఈ ఖరీఫ్ సీజన్ మరోసారి రైతులకు తలనొప్పిగా మారింది.పంటల పెరుగుదలకు అత్యవసరమైన యూరియా ఎరువు కొరత రైతులను గజగజ వణికిస్తోంది.కేంద్రం ఈ సీజన్‌లో రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినప్పటికీ,ఇప్పటివరకు అందినది 5.32 లక్షల టన్నుల వరకే పరిమితమైంది.మిగిలిన మూడు లక్షల టన్నుల లోటు నేరుగా రైతు పొలంలో ప్రతికూల ప్రభావం చేపుతోంది.డిపోల వద్ద బారులు తీరుతూ,ఒక్క సంచీ యూరియా కోసం రోజంతా వేచి చూసే రైతుల పరిస్థితి విచారకరం.వానలు రాగానే భూమిని దున్ని విత్తనాలు వేసిన రైతులకు ఇప్పుడు యూరియా లేక పంటలు పసుపు రంగులోకి మారుతున్నాయి.ఒక వైపు విత్తనాలు,కూలీల ఖర్చులు భరించలేని స్థితి,మరోవైపు ఎరువు దొరకక పంటలు ఎండిపోతాయేమోనన్న ఆందోళన.ఈ పరిస్థితికి కారణం ఎవరు అన్న ప్రశ్న ఇక్కడ ప్రధానంగా మారుతోంది.రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది స్పష్టంగా ఉందికేంద్రం సరఫరా ఆలస్యం చేస్తోందని,కేటాయించిన మోతాదు సమయానికి అందించకపోవడమే సమస్య అని.రాష్ట్రం తరచూ కేంద్రానికి లేఖలు రాసినా,విజ్ఞప్తులు చేసినా పెద్దగా ఫలితం కనిపించలేదని ఆరోపిస్తోంది.ఇక కేంద్రానికి మద్దతుగా ఉన్న నేతలు మాత్రం దీనిని పూర్తిగా రాష్ట్ర వైఫల్యంగా మలుస్తున్నారు.

**కేటాయింపులు జరిగితే సరిపోతుందా..?**

డిపోల వద్ద పర్యవేక్షణ లేకపోవడం,డీలర్లపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే కొరత ఎక్కువైంది.అని వారు వాదిస్తున్నారు. సత్యం ఏ వైపు ఉందనేది రాజకీయ వాదనల్లో మునిగిపోయింది.కానీ వాస్తవం మాత్రం ఒక్కటేరైతు పొలంలో నష్టమే మిగిలింది.పంటకు అవసరమైన సమయంలో యూరియా అందకపోతే దాని దుష్పరిణామాలు సీజన్ అంతా భరించాల్సిందే,దిగుబడులు తగ్గిపోతే రైతు అప్పుల బారిన పడతాడు.అప్పులవల్ల కౌలు రైతులు,చిన్న రైతుల జీవితమే సవాల్ అవుతుంది.ఈ సమస్యను రాజకీయ పంతాలకే పరిమితం చేస్తే రైతు భవిష్యత్తు మరింత దెబ్బతింటుంది.ఒకవైపు కేంద్రం బాధ్యత వదలుకుంటే,మరోవైపు రాష్ట్రం తన వైఫల్యాలను దాచిపెట్టుకోవడానికి ఆరోపణలే ఆయుధంగా ఉపయోగిస్తే అసలు సమస్య పరిష్కారానికి దూరమవుతుంది.వ్యవసాయం ఈ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని చెప్పుకునే రాజకీయ నాయకులే,యూరియా వంటి ప్రాథమిక అవసరాన్ని కూడా నిర్లక్ష్యం చేస్తే రైతు శ్రమను ఎవరు కాపాడతారు..? మంచి జరిగితే "మేమే చేశాం" అని చెప్పుకునే రాజకీయాలు,చెడు జరిగితే ఒకరిపై మరొకరు నెట్టేసే పద్ధతి ఎప్పటి వరకు



కొనసాగాలి..?రైతు సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే,యూరియా సరఫరా ఒక "ఎన్నికల అజెండా"గా కాకుండా జాతీయ బాధ్యత గా చూడాలి.ఎరువులు పంపిణీ కావడం కేవలం ప్రభుత్వాల మధ్య లేఖల మార్పిడి కాదుఅది నేరుగా రైతు పొలంలో పంట ప్రాణాధారాన్ని కాపాడే చర్య.కేంద్రంరాష్ట్రం అనే తేడా లేకుండా,రైతు కష్టం అందరి బాధ్యత.ఈ సమస్యను వెంటనే సీరియస్‌గా పరిగణించి,అవసరమైన యూరియా సరఫరా చేస్తేనే రైతు నమ్మకం నిలుస్తుంది.లేదంటే ప్రతి ఈసీజన్‌లో ఇదే సమస్య తిరిగి వస్తూనే ఉంటుంది.చివరికి రైతు చెమట వృథా కాకుండా చూడటం,అతని,పంట రక్షణ కావటంఅదే నిజమైన పాలన,రాజకీయ లబ్ధి కోసం రైతు బలయ్యే కాలం ముగియాలి.

# నిర్మల్ బస్టాండ్ ఎదురుగా అక్రమ సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం

**ప్రజాపక్షం/నిర్మల్ :** ప్రజల భద్రతను గాలికొదిలి,నిబంధనలను బేఖాతరు చేస్తూ నిర్మల్ పట్టణంలో సాగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.పట్టణంలోని అత్యంత రద్దీగా ఉండే బస్టాండ్ ఎదురుగా,నడిరోడ్డుపై ఓ హోటల్ యజమాని చేపట్టిన సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమి చి,నిత్యం వేలాది మంది ప్రజలు తిరిగే ప్రాంతంలో ఇలాంటి ప్రమాదకరమైన నిర్మాణాలు చేపట్టడంపై మున్సిపల్ అధికారులు కళ్లు మూసుకుని వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రమాదకరమైన నిర్మాణం..**
**నిర్లక్ష్యానికి నిదర్శనం..**


నూతనంగా నిర్మాణం,చేపడుతున్న అర్బన్ తెలుగు కిచెన్ అనే హోటల్ యజమాన్యం,ఫుట్ పాత్‌ను పూర్తిగా ఆక్రమించి,రోడ్డుకు ఆనుకుని సెప్టిక్ ట్యాంక్ కోసం భారీ గుంత తవ్వింది.ఈ నిర్మాణం వల్ల పాదచారులకు,వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఇది కేవలం ఒక అక్రమ నిర్మాణం మాత్రమే కాదు,ప్రజల ప్రాణాలను పణంగా పెట్టే ఒక ప్రమాదకరమైన చర్య,రద్దీగా ఉండే ప్రాంతంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.అయినా సరే,సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు..

**ముడుపుల మతలబు..అందుకే మౌనమా..?**

ఈ అక్రమ నిర్మాణం గురించి స్థానిక ప్రజలు పలు మార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా,వారు పట్టించుకోలేదు.ఈ నిర్లక్ష్యం వెనుక భారీగా ఆర్థిక లావాదేవీలు జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి."అధికారులకు ముడుపులు అందిన కారణంగానే ఈ వ్యవహారంపై మౌనం వహిస్తున్నారని" స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాల్సిన అధికారులు,అక్రమార్కులకు కొమ్ముకాయడంపై ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.

**ఒకరికి ఒక న్యాయం,మరొకరికి మరో న్యాయమా?**

సామాన్య ప్రజలు తమ సొంత ఇంటి స్థలంలో చిన్న నిర్మాణం చేపట్టినా,నిబంధనల పేరుతో వారికి అడుగడుగునా ఆంక్షలు పెట్టే మున్సిపల్ అధికారులు,నడిబొడ్డున ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేస్తున్న ఈ అక్రమాన్ని ఎందుకు చూడనట్లు నటిస్తున్నారని ప్రజలు నిలదీస్తున్నారు.ఇది ఒకరకమైన వివక్ష అని,సామాన్యులకి ఒక న్యాయం,బడా బాబులకు మరొక న్యాయం అన్నట్టుగా ఉందని ఆరోపిస్తున్నారు.



**తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ ..**

ఈ ప్రమాదకరమైన సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం వల్ల ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడటంతో పాటు,పర్యావరణపరంగా కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది ఇప్పటికైనా అధికారులు స్పందించి,నిర్మాణ స్థలాన్ని తనిఖీ చేసి,ఈ అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.ప్రజాధనాన్ని,ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన బాధ్యత అధికారులదేనని గుర్తుచేస్తున్నారు.

# జోస్ ఆలుక్కాస్ సామాజిక సేవలు అభినందనీయం

## ఎంపీ ధర్మపురి అరవింద్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** సమాజంలో విద్య వైద్య రంగాలకు జోస్ ఆలుక్కాస్ సంస్థ చేస్తున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ కొనియాడారు. శనివారం జోస్ ఆలుక్కాస్ జువెలరీ షోరూం 3వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎంపీ అరవింద్ ఆస్పత్రులకు, పాఠశాలకు అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమకూరుస్తున్నారన్నారు. ప్రస్తుతం 3వ వార్షికోత్సవం పురస్కరించుకుని చేపడుతున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలవటం జిల్లాకు గర్వకారణమన్నారు. నాలుగు ప్రభుత్వ పాఠశాలలకు సుమారు రూ.6.96 లక్షల విలువ గల కంప్యూటర్లు, డిజిటల్ టివి, తాగునీటి శుద్ధి యంత్రం లాంటి మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు వెచ్చించటం హర్షణీయమన్నారు. ప్రతి సంవత్సంర ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు




పొందాలని ఆకాంక్షించారు. బంగారు, వజ్రాభవరణాల వ్యాపారంలో నమ్మకమైన సంస్థగా ప్రఖ్యాతి గడించిన జోస్ ఆలుక్కాస్ జువెలరీ షోరూం వ్యాపారంలో అభివృద్ధి చెంది సమాజ సేవలను విస్తరించాలని కోరారు. ప్రతిఒక్కరూ సంస్థ చేస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజ సేవలో వివిధ రంగాల అభివృద్ధిలో భాగస్వాములు కావలని పిలుపునిచ్చారు 3వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 13 నుంచి 19 వరకు ప్రత్యేక ఆఫర్లు అందజేస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# మరమ్మత్తులకు రూ. 1.61 లక్షల రూపాయల నిధులు

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండలంలోని మన్మధ్ లిఫ్ట్ ఇరిగేషన్ 1 కోటి 61 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలిపారు.జి.వో.నెం 210 ద్వారా ఈ నిధులు విడుదలైనట్లు చెప్పారు.వారం రోజులో టెండర్ ప్రక్రియ పూర్తవుతుందన్నారు.మరమ్మత్తులు పూర్తయితే రైతంగానికి సాగు నీరు అందుతుందన్నారు.నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి,సంబంధిత శాఖ మంత్రికి ధన్యవాదములు తెలిపారు.

# వేముగంటి మురళీకృష్ణకు ధర్మనిధి సాహిత్య పురస్కారం



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** తెలంగాణ సారస్వత పరిషత్ 2025 సంవత్సరానికి గాను ధర్మనిధి సాహితీ పురస్కారాలను ప్రకటించింది. పురస్కారాలలో కొత్త తెలంగాణ చరిత్ర బృందం నిర్వాహకులు వేముగంటి మురళీకృష్ణ ఎంపికవ్వటం హర్షించదగినదని ఆస్మక చరిత్ర పరిశోధక మండలి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు కంకణాల రాజేశ్వర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ ధర్మనిధి పురస్కారాన్ని ఈనెల 18న అబిడ్స్ తిలక్ రోడ్డులోని బొగ్గుల కుంటలోని దేవులపల్లి రామానుజారావు కళా మందిరం వేదికగా సారస్వత పరిషత్ అధ్యక్షులు ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగే సభలో ధర్మనిధి 2025 సాహిత్య పురస్కారాన్ని వేముగంటి మురళీకృష్ణ స్వీకరించనున్నారన్నారు. వేముగంటి సాహిత్య కృషిని గుర్తించినందుకు నిర్వాహకులకు కంకణాల రాజేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్థిక విద్య వృద్ధిపట్ల విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో భారత స్థుల జాతీయ ఉత్పత్తి వృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.పెద్దన్న అన్నారు. రెండు రోజుల వర్క్ షాప్ కార్యశాల ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులలో ఆర్థిక విద్య మార్కెట్లు పెట్టుబడులు వృద్ధిపట్ల అవగాహన కల్పించామన్నారు. సెబీ సెక్యూరిటి మార్కెట్ ట్రైనర్ డాక్టర్ బాలచంద్రం రెండు రోజులుగా మార్కెట్లో పెట్టుబడుల గూర్చి కూలంకశంగా విద్యార్థులకు బోధించారని అన్నారు. బాలచంద్రంను ప్రిన్సిపల్ స్టాఫ్ ఘనంగా సన్మానించారు. కార్యశాలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు మెమోంటోలను అందించబడతాయని అన్నారు. ఎన్ఐఎస్ఎం కోటక్, సెక్యూరిటీ సెబీ, వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తూ సెక్యూరిటీ మార్కెట్‌లో మానవ వనరుల వృద్ధి చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఐక్యూ ఏసీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మల్లిపల్లి భూపతి, ఐక్యుఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ దశరథ్, అసిస్టెంట్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ఎం. అవంతి, కళాశాల టీచింగ్ అండ్ నాన్ టిచింగ్ స్టాప్ విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతాంగ పోరాట యోధులను స్మరించాలి




**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల వార్షికోత్సవాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు తక్షణమే జరపాలని సిపిఐ తెలంగాణ కంట్రోల్ కమిషన్ రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి అన్నారు. శనివారం రైతాంగ సాయుధ పోరాట యోధులను స్మరిస్తూ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా పోరాటాలకు కమ్యూనిస్టులు సిద్ధంగా ఉండాలని, రాజ్యాంగానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఏకపక్ష నరమేధాన్ని ఆపాలని, ప్రపంచ కార్మిక వర్గ దృక్పథాన్ని అర్థం చేసుకుని అన్ని కమ్యూనిస్టు పార్టీలు మావోయిస్టు పార్టీతో కలిసి ప్రజాస్వామిక పోరాటాల్లో చేరాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, పట్టణ పార్టీ కార్యదర్శి ఆడపు రాజమౌళి, బొంకూరి రామ్ చందర్, శనిగారపు రాజేంద్ర, బికెయంయు జిల్లా కార్యదర్శి మాణిక్యం, బొల్లం తిలక్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, సీనియర్ నాయకులు జూపాక కొమురయ్య, రత్నం రాజం, తిరుపతి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** వట్టోలి గ్రామంలోని వేదం పాఠశాల రమేష్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ముధోల్ బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యులు మాజీ జడ్పి చైర్మన్ లోలం శ్యామ్ సుందర్,లోకేశ్వరం మండల అధ్యక్షుడు కరిపే శ్యామ్ సుందర్ వారి వెంట మాజీ సర్పంచులు ఎర్రవ్వ దిగంబర్ ,సాయన్న,సోషల్ మీడియా కన్వీనర్ బండి ప్రశాంత్,సుధాకర్,ప్రవీణ్,భోజ రెడ్డి,ప్రకాష్,అమరేంద‌ర్,యూనిస్,సాయన్న పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైన్స్ రెస్క్యూ పోటీల్లో శ్రీరాంపూర్‌కు మూడు బహుమతులు



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** రామగుండం 2లో ఇటీవల నిర్వహించిన 54వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీల్లో శ్రీరాంపూర్ ఏరియా మూడు బహుమతులు సాధించిందని ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన విజేతలను తన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగులు రెస్క్యూ పోటీల్లో తమ ప్రతిభను చాటడం అభినందించదగిన విషయమని, ఆపరేటర్స్ టెస్టింగ్, పరేడ్‌లలో మొదటి బహుమతితో పాటు, ఓవరాల్ కాంపిటీషన్‌లో మూడవ బహుమతి సాధించడం గొప్ప విషయమని ప్రశంసించారు. వచ్చే నవంబర్‌లో వెస్ట్రన్ కోల్ లిమిటెడ్, నాగపూర్‌లో జరగనున్న అఖిల భారత మైన్స్ రెస్క్యూ పోటీలకు శ్రీరాంపూర్ ఏరియా నుంచి ఎంపికైన జి. శంకర్ (ఓవర్‌మెన్), ఆర్. సురేష్ (జనరల్ అసిస్టెంట్)లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, ఆర్‌కే 5 గని ఏజెంట్ శ్రీధర్, ఇన్చార్జి క్వాలిటీ కె. వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిపీఆర్ పై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని వశిష్ట జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అధ్యాపక బృందానికి చేయూత ఫౌండేషన్ వారి 108 మెడికల్ టెక్నిషియన్ పూజారి లక్ష్మణ సీపీఆర్ పై అవగాహన కల్పించడం జరిగింది.నేటి ఆహారపు అలవాట్ల వల్ల ఎన్నో వ్యాదులకు గురి అవ్వడం జరుగుతుంది.ఇందులో ముఖ్యంగా గుండెపోటు సంభవించేటువంటి పరిస్థితులు చాల ఉన్నాయి.కావున మనిషికి గుండె పోటు వచ్చి అపస్మారక స్థితిలోకి వెళ్ళినప్పుడు గుండె కొట్టుకోవడం ఆగిపోతుంది.ఈ సందర్భంలో మనం సీపీఆర్ చేయడం ద్వారా గుండే మళ్లి కొట్టుకోవడం జరిగి మనిషి కోలుకునే అవకాశం ఉంటుంది.కావున సీపీఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కొత్తుర్ శంకర్ పూజారి లక్ష్మణ్, సత్యనారాయణ గురుకర్ అనిల్,కలశాల యాజమాన్యం పాల్గొన్నారు.విద్యార్థులకు సీపీఆర్ పై అవగాహన కల్పించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణీ

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని బామ్ని కె ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు హెడ్మాసర్ట్ అరుణ సిఆర్ పి ప్రవళిక తో కలిసి టీ షర్ట్స్ పంపిణీ చేశారు.ఉపాధ్యాయులు విలాస్ తన సొంత నిదు లతో విద్యార్థులందరికీ టీషర్ట్స్ అందజేశారు.ప్రైవేట్ పాఠశాల కు ఏమాత్రం తగ్గకుండా విద్యార్థులకు టై,బేల్ట్,ఐడి కార్డ్,టి షర్ట్స్ ఉపాధ్యాయుని తమ నిధులతో సమకూర్చడంపై కాంప్లెక్స్ హెడ్మాస్టర్,పిఆర్‌పి ఉపాధ్యాయులను అభినందించారు.విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం స్కూలు ఆవరణలో సేంద్రియ ఎరువులతో,తాజా,స్వచ్ఛమైన ఆకుకూరలు,కూరగాయలు పండించే తోటను సందర్శించారు.కాంప్లెక్స్ హెచ్ఎం అరుణ మాట్లాడుతూ ఈ స్వచ్ఛమైన వాతావరణంలో చదువుతో పాటు విద్యార్థులకు మంచి భోజనం దొరుకుతుందని అన్నారు.

## నరేంద్ర మోదీ జన్మదినం నుండి గాంధీ జయంతి వరకు సేవా కార్యక్రమాలు




**ప్రజాపక్షం/బైంసా :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిర్మల్ జిల్లాలో 17వ తేదీ నుండి 2వ తేదీ వరకు నరేంద్ర మోదీ జన్మదినం నుండి గాంధీ జయంతి వరకు సేవా పక్షంలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించాలని బైంసా టౌన్ అధ్యక్షుడు రావుల రాము తెలిపారు.17న జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు,పట్టణాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలి,18న ఆత్మ నిర్భర్ భారత్,వికసిత్ భారత్ అంశాలపై మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ లో చిత్ర లేఖనం నిర్వహించాలి.18న మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించాలి, 25న ప్రవాస్ బూత్ స్థాయిలో మొక్కలు నాటడం,దీన్ దయాళ్ గారికి నివాళులు అర్పించడం.జిల్లా స్థాయిలో మేధావులతో సమావేశం.డాక్యుమెంటరీ ప్రదర్శన,ఖాతీ స్టాల్ ,27న దివ్యాంగులకు సన్మానం,దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ,ఎంపీ,ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో నిర్వహించాలి,2వ తేదీన లాల్ బహదూర్ శాస్త్రి,మహాత్మాగాంధీ చిత్రాలకు పుష్పాంజలి.ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు పైన పేర్కొన్న కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డి.శ్రీకాంత్,గాలి రాజన్న,సందుల శంకర్,కసరోల్ల ప్రవీణ్,కె.భూకిరన్ నాయకులు తదితరలు పాల్గొన్నారు.

## సారంగాపూర్ తహశీల్దార్‌గా సంధ్యారాణి

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** నిర్మల్ జిల్లా, సారంగాపూర్ మండల్ నూతన తహశీల్దార్‌గా సంధ్యారాణి శనివారం బాధ్యతలు చేపట్టారు.ఇదివరకు నిర్మల్ జిల్లా కలెక్టరేట్ లో సుపరిండెంట్ గా పనిచేశారు.సారంగాపూర్ తహశీల్దార్ గ పనిచేసిన శ్రీదేవి బదిలీపై నిర్మల్ కలెక్టరేట్ వెళ్లారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్‌ను సి బ్బంది.ఆహ్వనించి శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టర్ ను కలిసిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా టీ.దయానంద్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** కామారెడ్డి జిల్లాలో ఎస్.సి కార్పొరేషన్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న టి.దయానంద్ బదిలీపై నిర్మల్ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి(డిఎస్‌సిడిఓ)గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి,పూల మొక్కను అందజేశారు.దయానంద్ కు శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్,క్రమశిక్షణతో పనిచేస్తూ,షెడ్యూలు కులాల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి,మరింత మందికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు రేవంత్ ఎంపిక




**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండలం ఇంధన్‌పల్లికి చెందిన విద్యార్థి రేవంత్ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజేందర్, ఫిజికల్ డైరెక్టర్ శివనూరి తిరుపతి తెలిపారు. అదిలాబాద్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన జోనల్ స్థాయి స్విమ్మింగ్ పోటీలలో అండర్ 14 విభాగం 50 మీటర్ల బటర్‌ఫ్లై విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కె. రేవంత్ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి అర్హత సాధించాడు. త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో రేవంత్ పాల్గొంటాడని ఉపాధ్యాయులు వివరించారు. రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు రేవంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## పేకాట ఆడుతున్న ఆరుగురిపై కేసు




**ప్రజాపక్షం/తాండూర్ :** పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ శనివారం తెలిపారు.తాండూర్ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసు సిబ్బందితో చేరుకున్న ఎస్ఐ, డోంగ్రే ఆత్మరావు, నసీం ఖాన్, పాయిరాల తిరుపతి, డోంగ్రి విలాస్, గడివేల వెంకటేష్, సిద్దం గట్టయ్యలనులో పట్టుకున్నారు. వారి వద్ద నుండి 1090 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడటం చట్టరీత్యా నేరమని, ఎవరైనా ఎక్కడైనా ఇలాంటి సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ స్పష్టం చేశారు.

## ఘనంగా సీతారాం ఏచూరి వర్ధంతి




**ప్రజాపక్షం/తాండూర్ :** తాండూర్ మండల ఐబి కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేస్తూ ఘన నివాళులు అర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ సీతారాం ఏచూరి భారత రాజకీయాల్లో ప్రభావం చూపిన అతి కొద్దిమంది నాయకుల్లో ఒకరని, ప్రజా సమస్యలకు పరిష్కారం చూపడంలో తనదైన శైలిలో కృషి చేశారని, మరణం తర్వాత కూడా కమ్యూనిస్టు ఆశయాలను బతికించిన వ్యక్తి అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు పోరాడటం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దుర్గం నానయ్య, వేల్పుల శంకర్ పాల్గొన్నారు.

## వక్ఫ్ భూములకు రక్షణ కల్పించాలి

**ప్రజాపక్షం/చెన్నూరు :** చెన్నూరులో వక్ఫ్ భూములను పరిరక్షించి మైనార్టీల అభివృద్ధికి, ఖబ్రస్థాన్ ఏర్పాటుకు సహకరించాలని మైనార్టీ నాయకులు శనివారం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతి పత్రం అందజేశారు. కొందరు భూములను అనధికారికంగా ఆక్రమిస్తున్నారని, ఖబ్రస్థాన్ స్థలాలపై స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# యూరియా పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారి

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ మండలంలోని పిఏసిఎస్ సొసైటిలో యూరియా పంపిణి కేంద్రాన్ని శనివారం జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్ రావు ఆకస్మీకంగా తనిఖీ చేశారు. యూరియా పంపిణి ఎలా జరుగుతుందని ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. 60 టన్నుల యూరియాను పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. సోమవారం 60 టన్నుల యూరియాని జంబుగా రైతు వేదికలో, 40 టన్నుల యూరియా ని సొసైటి ద్వారా పంపిణి చేయడానికి వ్యవసాయశాఖ సిద్ధంగా ఉందన్నారని రైతులకు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుగా టోకెన్లు ఇచ్చి యూరియా పంపిణి చేయాలని అన్నారు. ప్రతీ రైతు నానో యూరియాపై దృష్టి సారించాలని రైతులను కోరారు. ఎలాంటి సందేహాలు ఉన్న వ్యవసాయ శాఖ వారిని సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ మనోహర్, ఎఇఒలు సృజన, శైలేష్, శ్రీనివాస్, సిఇఒ సతీష్, రైతులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా యూరియా పంపిణి కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### యూరియా కోసం బారులు తీరిన రైతులు

కాగజ్‌నగర్ మండలంలోని జంబుగ రైతు వేదిక, కాగజ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ సొసైటి వద్ద యూరియా కోసం శనివారం రైతులు బారులు తీరారు. గత కొన్ని రోజులుగా యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. దీంతో యూరియా వచ్చిందని టోకెన్లు తీసుకున్న ఆయా



గ్రామాల రైతులు రైతులు జంబుగ రైతు వేదిక, సొసైటి కార్యాలయం వద్ద వచ్చి యూరియా తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సోషల్ మీడియా ద్వారా సందేశాన్ని పంపారు. దీంతో అర్ధరాత్రి నుండే జంబుగ రైతు వేదిక వద్ద రైతులు క్యూ కట్టారు. క్యూలో నిలబడే ఓపిక లేక చెప్పులను లైన్లో ఉంచారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల కంప్యూటర్ విరాళం



**ప్రజాపక్షం/ దండేపల్లి :** పూర్వ విద్యార్థులు తమ పాఠశాలకు సహకరించడం ఆనందదాయకమని గేజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సంగర్స్ రాజేశ్వర రావు అన్నారు. శనివారం దండేపల్లి ఉన్నత పాఠశాలలో 2003, 2004లో పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థులు, తాము చదువుకున్న పాఠశాలకు 15 వేల రూపాయల విలువ గల కంప్యూటర్‌ను ఉపాధ్యాయులకు అందజేశారు. గేజిటెడ్ ఉపాధ్యాయుడు రాజేశ్వర రావు పదోన్నతి పొందిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తోడ్పడటం ప్రశంసనీయమని, ఇలాగే అందరూ ముందుకు రావాలని కోరారు. అనంతరం ఆయనకు పూర్వ విద్యార్థులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అల్లంల కుమారస్వామి యాదవ్, రవికుమార్, అడెపు నాగేష్, అశోకు, శ్రీధర్ పాల్గొన్నారు.

## ఈ నెల 28న కోనప్ప అభిమానుల ఆత్మీయ సమావేశం




**ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ :** ప్రజల అభిమానం కోనేరు వెనుక ఉన్న శక్తి అని, కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని మాజీ మండల రైతు బందు సమితి అధ్యక్షులు చౌదరి తిరుపతి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో స్థానిక నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు.

ఈనెల 28న కాగజ్ నగర్ పట్టణంలోని వినయ్ గార్డెన్‌లో కోనేరు కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరుగుతుందని, కోనేరు అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కోనేరు కోనప్ప ప్రజల కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తారని, ప్రజలు కూడా తమ మద్దతును చాటుకోవాల్సిన సమయం ఇదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వేష్టేషన్‌ను సందర్శించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌లో ఈనెల 18 నుండి వందేభారత్ రైలు హాల్టింగ్ సందర్భంగా శనివారం దక్షిణ మధ్య రైల్వే జిఎం ఎస్‌కె శ్రీవాత్సవ్ సందర్శించారు. ఈ సందర్భంగా జిఎంను సిర్పూర్ ఎంఎల్ఎ డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో మరిన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్లాట్ ఫాం నెం. 3ను అభివృద్ధి చేయాలని, టికెట్ కౌంటర్ పెట్టాలని, టాయిలెట్లు నిర్మించాలని, అదే విధంగా కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించి 3 ప్లాట్ ఫామ్‌కు 3 లిఫ్టులు ఏర్పాటు చేయాలని కోరారు. కెరళ ఎక్స్‌ప్రెస్‌కు కాగజ్‌నగర్‌లో హాల్టింగ్ ఇవ్వాలని, అలాగే చర్లపల్లి నుండి హౌరా వరకు సిర్పూర్ కాగజ్‌నగర్ మీదుగా కొత్త రైలు నడపాలని తద్వారా ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న బెంగాలీలకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందని జిఎం దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన జిఎం కాగజ్‌నగర్ స్టేషన్ అభి



వృద్ధికి రూ. 20 కోట్లు కేటాయిస్తామని, రైల్వే స్టేషన్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, రైల్ సేవా సమితి అధ్యక్షుడు ప్రయాగ్ తివారి, మండల అధ్యక్షులు కుంచాల విజయ్, మాజీ కౌన్సిలర్లు దెబ్బటి శ్రీనివాస్, అరుణ్ లోయ, పవన్ బల్దేవ, సంతోష్, అనిల్, రైల్వే అధికారులు, పాల్గొన్నారు.

# మహిళల రక్షణ మా ప్రధాన లక్ష్యం

## మంచిర్యాల డిసిపి భాస్కర్



**ప్రజాపక్షం / మంచిర్యాల :** మహిళలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వారి భద్రతే మా ప్రధాన కర్తవ్యమని మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక డిసిపి కార్యాలయంలో షీ టీమ్, మహిళా పోలీస్ స్టేషన్, భరోసా సెంటర్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జోన్ పరిధిలో ఈ సంవత్సరం ఆగస్టు వరకు 81 మంది పోకిరీలను షీ టీమ్స్ పట్టుకున్నారని తెలిపారు. మొత్తం 114 ఫిర్యాదులు అందగా, వాటిలో 18 క్రిమినల్ కేసులు, 7 పెట్టి కేసులు నమోదు కాగా, 89 మందికి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు వివరించారు. జిల్లాలో ముందుగా గుర్తించిన హాట్ స్పాట్స్‌లో షీ టీమ్స్ ప్రతిరోజూ పర్యటించాలని, ఈవ్ టీజర్లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకునేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. స్కూళ్లు, కళాశాలలు, ప్రధాన కూడళ్ల వద్ద మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. హాస్టళ్లలో సిసి కెమెరాలు, సెక్యూరిటీ గార్డులు, మహిళా ఇన్‌చార్జి తప్పనిసరి చేయాలని, అక్కడ పనిచేసే వారి పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. భరోసా సెంటర్ ద్వారా బాధితులకు వైద్యం, కౌన్సెలింగ్, లీగల్ సాయం అందించడంతో పాటు వారికి మానసిక ధైర్యం కల్పించాలన్నారు. మహిళలు, విద్యార్థినులు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బెదిరింపులకు భయపడకుండా వెంటనే షీ టీమ్స్‌ను సంప్రదించాలని సూచించారు. ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా కల్పించారు. రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల షీ టీమ్ నంబర్ 8712659385 లేదా 100కు కాల్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, షీ టీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ ఉషారాణి, హైమ, భరోసా సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సారధి పాట ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ నస్పూర్ :** ప్రజల సమస్యలను ప్రతిబింబించే సాంస్కృతిక సారధి పాటలను మరింత బలంగా వినిపించాల్సిన అవసరం ఉందని తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్‌పర్సన్ డాక్టర్ గుమ్మడి వెన్నెల అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు కొప్పర్తి సురేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సారధి పాట ఆడియో సిడిని శనివారం ఆమె ఆవిష్కరించారు. ఈ పాటను గొడిశెల కృష్ణ రాయగా, మామిండ్ల లక్ష్మణ్ సంగీతం సమకూర్చి ఆలపించారు. సహగాయకులుగా లావుడే రమేష్, ముల్కల్ల మురళి, రామటెంకి రాజాతిరుపతి, సల్లూరి కృష్ణయ్య, కొప్పర్తి రవీందర్, కుమ్మరి శ్రావణ్ కుమార్, ఎల్తూరి పోషం, వావిలాల



నాగలక్ష్మి, మిట్టపల్లి సంధ్య, చెగొండ నిరోషా, గొల్లపల్లి శిరీష, బీర్పూర్ శ్రీనివాస్ తోడ్పడ్డారు. ప్రభుత్వ విధానాల్లోని లోపాలు, ప్రజల కష్టాలు సాంస్కృతిక రూపంలో వ్యక్తం కావడం సమాజానికి చైతన్యం కలిగిస్తుందని తెలిపారు. పాటల ద్వారా ఉద్యమాలు బలపడతాయని, ప్రజలలో చైతన్యం పెంపొందుతుందని అన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 15,16తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు

## ప్రిన్సిపల్ కె. శ్రీదేవి

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయా గ్రూపులలో మిగిలి సిట్లకు ఈనెల 15,16 తేదీలలో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె. శ్రీదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు డిగ్రీలో చేరని విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆసక్తిగల విద్యార్థులు తప్పనిసరిగా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా కళాశాలకు హాజరు కావాలన్నారు. ఆయా విభాగాలలో మిగిలిన సీట్లను నిబంధనల మేరకు రిజర్వేషన్ కం మెరిట్ ప్రకారం భర్తీ చేయనున్నట్లు తెలిపారు. స్పాట్ అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు ఎలాంటి ఉపకార వేతనాలకు అర్హులు కారని, వీరికి ఫీ రీయింబర్స్‌మెంట్ వర్తించదని తెలిపారు. విద్యార్థులు గమనించాలని సూచించారు. పదో తరగతి మెమో, ఇంటర్ మెమో, టిసి స్టడి సర్టిఫికెట్లతో పాటు ఒకేషనల్ విద్యార్థులు బ్రిడ్జి కోర్సు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిమిత్తం సమర్పించాలని సూచించారు.

## ఉద్యోగుల రాకపోకలకు బస్సు సదుపాయం



**ప్రజాపక్షం / రెబ్బెన :** గోలేటి క్రాస్ రోడ్డు నుండి ఖైరిగూడ ఉపరితల గని వరకు ఉద్యోగుల రాకపోకలకు బస్సు సదుపాయం కల్పించినట్టు బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం బస్సు సేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ మూడు షిఫ్టులలో విధులకు వచ్చే ఉద్యోగులను గనికి తీసుకెళ్లడంతో పాటు తిరిగి గోలేటి క్రాస్ రోడ్డు వరకు చేరవేస్తుందని, ఐదేళ్ల పాటు బస్సు సేవలు కొనసాగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మచ్చగిరి నరేందర్, ఇంజినీర్ వీరన్న, మేనేజర్ జె. శంకర్, సంక్షేమ అధికారి రజినికుమార్, ఎఐటియుసి నాయకుడు ఓదెలు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం

**ప్రజాపక్షం / రెబ్బెన :** క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని పట్టించుకోకుండా నిరంతరం సాధన చేసే వారికి ఓటమి ఉండదని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం గోలేటి సింగరేణి పాఠశాల మైదానంలో డబ్ల్యూపిఎస్ అండ్ జిఎ 92వ వార్షిక క్రీడా పోటీలను ముఖ్య అతిథిగా ప్రారంభించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ శారీరక ధారుఢ్యం తో పాటు మానసిక పరిపక్వత కూడా ఆటల్లో ముఖ్యమని చెప్పారు. ప్రత్యర్థి బలాబలాలను అంచనా వేయడం, స్నేహబంధాలను పెంపొందించడం క్రీడల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం డిపార్ట్‌మెంటల్ వాలీ బాల్ పోటీలను ప్రారంభించగా ఖైరిగిరి ప్రాజెక్ట్ ఆఫీసర్ జట్టు పై ఎస్ఓ టు జిఎం జట్టు గెలుపొందింది. ఎఐటియుసి నాయకుడు బయ్య మొగిలి, అధికారుల సంఘం నాయకుడు ఉజ్వల్ కుమార్ బెహరా, ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు, డిజిఎం (సివిల్) ఎస్‌కె. మదీనా బాషా, పర్సనల్ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడి ఎం. శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి డి. ప్రశాంత్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ అన్వేష, జనరల్ క్యాప్టెన్ కిరణ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వర్షాకాల వ్యాధులపై జాగ్రత్తలు అవసరం

**ప్రజాపక్షం/జన్నారం :** వర్షాకాలంలో పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని హెల్త్ అసిస్టెంట్ కొల్లూరు కమలాకర్ అన్నారు. జన్నారం మండలం తపాలాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం, రక్తహీనత నివారణపై దృష్టి పెట్టాలని సూచించారు. దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, కాబట్టి దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. జ్వరం, జలుబు, దగ్గు, ఒళ్ళు నొప్పులు వంటి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిసి కొమురవెల్లి, విఓ ఎలు, దుంపల రమాదేవి, శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు లలిత, విజయతో పాటు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉంది






**ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి**

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** ఒక్క సంచి యూరియా కోసం చెప్పులు, పట్టా పుస్తకాలు లైన్‌లో పెట్టి గంటలు తరబడి నిలబడి రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినా ఒక్క యూరియా బస్తా కూడా దొరకని పరిస్థితి ఉంది. యూరియా కోసం బీఆర్‌ఎస్ పార్టీ పక్షాన అసెంబ్లీలో పోరాటం చేసినా, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కావలని మొత్తుకుంటున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్‌రెడ్డికి దున్నపోతు మీద వాన పడ్డట్లు ఉంది. రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే కనీసం ఈ ప్రభుత్వంలో చలనం లేదు. అటు రాష్ట్రవ్యాప్తంగా, ఇటు బాల్కొండ నియోజకవర్గంలో యూరియా కొరత ఉంది. బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం గిరిజన ప్రాంతాల్లో మోర్తాడ్ మండలం సుంకెట్ గ్రామంలో యూరియా కోసం రాత్రింబవళ్లు తిండి నిద్రా హారాలు మాని రైతులు పడిగాపులు కాసిన పరిస్థితి ఉంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే పాత రోజులు వస్తాయని కేసీఆర్ ఎప్పుడో అన్నారు. కేసీఆర్ అన్న మాటనే నిజమైందని ఇప్పుడు రైతులు గుర్తు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేశామని బాధపడుతున్నారు రైతులు. కేసీఆర్ రాకున్నా మొదలు ఏ పరిస్థితులున్నాయో కాంగ్రెస్ పార్టీ వచ్చాక మళ్లీ అదే పరిస్థితులు వచ్చాయి. వరి పొట్ట దశకు వస్తున్నది. ఈ రెండు మూడు రోజుల్లో యూరియా అందకపోతే దిగుబడి రాదు, రైతు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది. మక్కలు పూర్తి కావచ్చింది, పసుపుకు పోటాష్, యూరియా కలిపి వేయాలి. వరికి యూరియా సక్కగా ఇవ్వటం లేదు మరి పసుపు పరిస్థితి ఏమిటి ? రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆనాడు అనేక ఆగం మాటలు మాట్లాడినారు, మాది రైతు ప్రభుత్వమని మోసం మాటలు చెప్పారు కానీ ఇది రైతు రాజ్యం కాదు దగా రాజ్యాంగంగా మారింది. 2 లక్షల రుణమాఫీ అన్నారు. రుణమాఫీ పూర్తిగా చేయకుండా రైతులను మోసం చేశారు. 15000 రైతు భరోసా అని చెప్పి ఉన్న రైతుబంధు ఎగ్గొట్టారు. వడ్లకు 500 బోనస్ అని చెప్పారు దాని ఊసే లేదు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అని చెప్పి రోజు నాలుగైదు సార్లు కోతలు పెడుతున్నారు. ఒక్క యూరియా బస్తా ఇయ్య చాతకాదు కానీ లక్ష యాభైవేల కోట్లతో మూసి రివర్స్ ఫ్రంట్ చేస్తానంటాడు. రైతులకు ఒక్క యూరియా బస్తా ఇయ్య చేకాదు కానీ లక్షల కోట్లతో ఫ్యూచర్ సిటి కడుతనంటాడు రేవంత్‌రెడ్డి. రేవంత్‌రెడ్డి వి అన్ని బుడ్డర్‌ఖాన్ మాటలు, లఫంగి మాటలు. జిల్లా వ్యవసాయాధికారితో క్షేత్రస్థాయి ఎఓలతో రిపోర్టు తెప్పించుకుంటే యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు తెలుస్తాయి. యూరియా కోసం నిలదీస్తే కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టుతున్నారు. అందరితో కలిసి ఢిల్లీలో ధర్నా చేద్దామని బీఆర్‌ఎస్ పార్టీ పక్షాన మేము వస్తామని అసెంబ్లీలో చెబితే మోడీని నిలదీసే ధైర్యం లేదు. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులపై సమీక్ష చేయడానికి సమయం లేదు కానీ నిత్యం కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులపై తిట్టడానికి సమయముంది. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులపై కమీషన్ల పేరు మీద ఎంక్వైయిరీల పేరు మీద అక్రమ కేసులు పెట్టి ఎట్లా జైల్లో వేద్దామన్న ఆలోచన తప్ప రేవంత్‌రెడ్డికి రైతుల ఇబ్బందులపై ఆలోచించే శ్రద్ధ లేదు. హామీలు అమలుపై అడిగితే కేసీఆర్ అప్పులు చేసిండని మాట్లాడుతున్నారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం 2 లక్షల 80 వేల కోట్ల అప్పు మాత్రమే చేసిందని చెప్పింది. కేసీఆర్ చేసిన అప్పుతో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, రోడ్లు, బ్రిడ్జిలు, భవనాలు, హాస్పిటల్స్ ఇలా అనేక పనులు చేపట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు ఏళ్లలోనే 2 లక్షల 20 వేల కోట్లు అప్పు చేసి తట్టేడు మట్టి తీసావా ఎక్కడైనా ఒక్క ప్రాజెక్టు కట్టావా, ఒక్క గుంత అయినా పూడ్చావా ఏం చేశావు రేవంత్‌రెడ్డి అని తెలంగాణ ప్రజలు అడుగుతున్నారు. సమాధానం చెప్పు. తులం బంగారం ఎక్కడ పోయింది ఇంట్లో అవ్వ తాతలకు ఇద్దరికి ఇస్తామన్న 4000 వేల పెన్షన్ ఏమైంది. ఇప్పటికైనా కమీషన్లు తీసుకునుడు ఢిల్లీకి మూటలు పంపుడు లాంటి పనులు బుడ్డరఖాన్ మాటలు మాట్లాడటం ఆపి పాలనా మీద దృష్టి పెట్టి ఇచ్చిన హామీలు అమలు చేయమని డిమాండ్ చేస్తున్నాం.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవటం గర్వకారణం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవటం జిల్లాకు గర్వకారణమని సిసిఎస్ ఎసిపి కత్తురోజు నాగేంద్ర చారి అన్నారు. శనివారం విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో గురు పూజోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వంచే తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన కంజర జడ్పీహెచ్‌ఎస్ గణిత ఉపాధ్యాయులు రాఘవపురం గోపాలకృష్ణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిసిఎస్ ఏసీపీ కత్తురోజు నాగేంద్రచారి మాట్లాడుతూ విద్యార్థుల హృదయాల్లో కలకాలం నిలిచిపోయే ఉపాధ్యాయుడే నిజమైన ఉపాధ్యాయుడిని పిల్లలను రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో నిలబెట్టి విజేతలుగా మల్చడంలో అనునిత్యం కృషి చేస్తున్న రాఘవపురం గోపాలకృష్ణ కూడా ఈ కోవకే చెందుతాడన్నారు. అందుకే తనకు ఈ అవార్డు వరించిందని తెలుపుతూ వారి సేవలను కొనియాడారు. వేవా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుఖాల లక్ష్మణ్ మాట్లాడుతూ సమయపాలన, వృత్తి నిబద్ధత క్రమశిక్షణ కలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలులకు మాత్రమే పురస్కారాలు వరిస్తాయని అందుకే గోపాలకృష్ణ రాష్ట్ర ఉత్తమ బీసీటీయు అధ్యక్షులు మాడవేడి వినోద్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం శ్రమించిన గోపాలకృష్ణకు పురస్కారం రావం జిల్లా ఉపాధ్యాయ లోకానికి గర్వకారణమని విశ్వకర్త ఉద్యోగుల సంక్షేమ సంఘం తమ నాయకుడిని అభినందన సత్కారంతో సన్మానించటం గర్వంగా ఉందని తెలిపారు. ఈ ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారాం, గౌరవ అధ్యక్షులు మనోహర్, కోశాధికారి



శ్రీధర్, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన నాయకులు సత్యప్రకాష్, లక్ష్మణచారి, సుధాకర్‌చారి, సదానంద్‌చారి, మూడు డివిజన్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గణేష్, గంగాధర్, పరమేశ్వర్, సత్యనారాయణ, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రాజేశ్వర్, రామకృష్ణ, రమేష్, శ్రీమన్నారాయణచారి పాల్గొన్నారు.

# విద్యార్థులపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

## ఎస్సీ హాస్టల్ తల్లిదండ్రుల సమావేశం

**ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి :** విద్యార్థులపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని సాంఘీక సంక్షేమశాఖ జిల్లా సహాయ అధికారి రోడ్డ రాజగంగారాం అన్నారు. శనివారం మండలంలోని తొర్లికొండ గ్రామంలోని ఎస్సీ హాస్టలఘ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావనశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సాంఘీక సంక్షేమశాఖ జిల్లా సహాయ అధికారి రోడ్డ రాజగంగారాం హాజరై మాట్లాడారు. రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు తల్లిదండ్రుల సమావేశ కార్యక్రమం జిల్లాలో అంతట నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందన్నారు. సెలవుల్లో విద్యార్థులు ఇంట్లో ఉన్న సమయంలో వారిపై దృష్టి సారించాలని చెడు అలవాట్లకు లోను కాకుండా




చూసుకోవాలని సూచించారు. కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకందిస్తున్న విద్య, ఆహార పదార్థాల విషయం, ఆరోగ్యం, ఆవాసం, విద్యార్థులకు మనోధైర్యం కల్పించటం తదితర విషయాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ సహాయ అధికారి రోడ్డ రాజ గంగారాం, హాస్టల్ వార్డెన్ సంతోష్, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విశ్రాంత పెన్షనర్ల నూతన కార్యవర్గం ఏర్పాటు

**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండల ప్రభుత్వ విశ్రాంత పెన్షనర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా కొరిడే శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఇందరాపు బండయ్య, ఉపాధ్యాక్షులుగా ఎం.డి. వజీర్, రాపర్తి విజయలక్ష్మి, కోశాధికారిగా బొజ్జ శంకర్, గౌరవ అధ్యక్షులుగా మ్యాన రాజయ్య, కార్యదర్శులుగా సంగి రాజన్న, గౌసియా బేగం, జిల్లా కౌన్సిలర్‌గా ఎం. రాం కిషన్, ఐ. రాజ్యలక్ష్మిలను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు సుభాష్ రావు, కంట అంజయ్యలు తెలిపారు.

# చరిత్రకు మతం రంగు పులిమితే ఖబడ్దార్

## నిజాం నియంతృత్వాన్ని, డీల దొరల దౌర్జన్యాన్ని ఎదిరించి పోరాడింది కమ్యూనిస్టులు

## సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** శనివారం రోజు సిపిఐ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభ చిట్యాల సువర్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా మాట్లాడుతూ, సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానంలో భాగంగా ఉండి, నేడు కర్నాటకలోభాగమైన కల్యాణ కర్నాటక, మరఠ్వాడా ప్రాంతాలలో హైదరాబాద్ విలీన దినోత్సవాలను ప్రభుత్వాలే ఎప్పటి నుండో అధికారికంగా నిర్వహిస్తున్నాయి. తెలంగాణా విలీనాన్ని అధికారికంగా జరపడం లేదని సమైక్య రాష్ట్రం లోని ప్రభుత్వాలను దుమ్మెత్తిపోసిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2021 సంవత్సరం నుండి సమైక్యతా దినోత్సవం పేరుతో తెలంగాణ వీర చరిత్రను కనుమరుగయ్యేలా చేశారు. అప్పుడున్న కెసిఆర్ ప్రభుత్వం ఎందుకు జరపలేదు చెప్పాలని అలాగే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా విలీన దినోత్సవాన్ని అధికారికంగా ఖచ్చితంగా నిర్వహించాలని కోరారు. ఆనాటి ఖాసీం రజ్వీ నాయకుడుగా ఉన్న ఈనాటి ఎం.ఐ.ఎం. నేతలకు ఆగ్రహం కలుగుతుందనా..? లేక మరేదైనా కారణం ఉన్నదా అనే సమాధానం చెప్పాలి. దీన్ని అసరాగా తీసుకొని ఈనాటి బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ఆనాటి తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లింల మధ్య ఘర్షణలుగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తూ తాము రాజకీయంగా తెలంగాణలో బలపడటానికి ఈ ఘటనను ఉపయోగించుకుంటున్నాయి. ఆనాటి తెలంగాణ పోరాటంలో, అలాగే దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎటువంటి పాత్ర లేని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్లు తెలంగాణ పోరాటంలో తమ పాత్ర లేదని ఒప్పుకుంటూనే గత పోరాటాన్ని స్మరించుకోవడం తప్పుకాదని విచిత్ర వాదనలు తీసుకొస్తున్నారు.నిజంగా వారిలో నిజాయితీ ఉంటే గతంలో బిజెపి హయాంలో పెండింగ్లో ఉన్న తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ ఎందుకు మంజూరు చేయలేదు అప్పుడు జరిగిన పోరాటాలను, త్యాగాలను న్యాయబద్ధంగా స్వీకరిస్తే తప్పులేదు. కానీ రాజకీయ కుట్రతో పోరాట స్వరూపాన్ని వక్రీకరించి లబ్ధిపొందడానికి ప్రయత్నం చేయడమే పెద్ద తప్పు తెలంగాణ రైతాంగ పేద, బడుగు, బలహీనవర్గాలు సమిష్టిగా నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఫ్యూడల్ ప్రభు 4/5 దోపిడీలపై జరిపిన పోరాటం. ఈ పోరాటంలో హిందువులు,ముస్లింలు పాల్గొన్నారు అని తెలిపారు. తర్వాత సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వం సిపిఐ దే భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం మట్టి మనుషులు నడిపిన మహత్తర పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం.నాలుగున్నర వేల కమ్యూనిస్టు అమరుల త్యాగాలతో ఎర్ర బారిన తెలంగాణ నేలనిజాం నిరంకుశ పాలనను కూలదోసింది. కమ్యునిస్టులే పటేల్ సైన్యం కాదు తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగానే నిజాం నిరంకుశ పాలన రద్దయ్యింది. పటేల్ సైనిక చర్య వల్ల కాదు. 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి, 3 వేయిల గ్రామాలను విముక్తి చేసింది కమ్యూనిస్టులే అని అన్నారు. జిల్లా నాయకులు పనాస ప్రసాద్, ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్, మండల సహాయ కార్యదర్శులు తాళ్లపల్లి జాన్ పాల్, జన్ను రాజు, గజవెల్లి చిరంజీవి, కమిటీ సభ్యులు బాబు, కుమార్, ఉమా, ప్రభాకర్, కరుణాకర్,రమేష్, దివ్య, ఆరోగ్యం, తదితరులు పాల్గొన్నారు.